



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

అక్టోబర్ 2 - 8, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 33 | పేజీలు : 8






## వర్సిటీలో ఘనంగా సరస్వతీ పూజ

ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సెంటర్ లో ఆదివారం దసరా మహోత్సవాలను పురస్కరించుకుని సరస్వతీ,దుర్గ పూజను నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి స్వయంగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉన్నచందా కాణించాలని కాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ, ప్రిన్సిపాల్స్ ఆచార్యపేరిశ్రీనివాసరావు,ఆచార్యకె.శ్రీనివాసరావు,ఆచార్య వై.రాజేంద్రప్రసాద్,ఆచార్యవి.విజయలక్ష్మి,ఆచార్యటి.శోభ శ్రీ,ఆచార్యకె.విశ్వేస్వరరావు,గాంధీఅధ్యయనకేంద్రం సంచాలకులు,ఆచార్యచల్లారామకృష్ణ, ఆచార్య ఎన్.ఏ.డి. పాల్,డాక్టర్ఎస్.హరనాథ్తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా యూనివర్సిటీ కలసి పనిచేస్తాం

పశ్చిమ ఆఫ్రికా టాగో దేశ ఉన్నత విద్య, రీసెర్చ్ శాఖా మంత్రి డాక్టర్ వతేబా

ఏయూను సందర్శించిన టాగో ప్రభుత్వ ప్రతినిధి మంత్రి వతేబా కుటుంబం

ఏయూతో త్వరలోనే ఎంఓయు

సైన్స్, ఇంజినీరింగ్, స్పేస్ రీసర్చ్, అగ్రికల్చర్, ఎన్విరాన్‌మెంట్ రంగాలపై చర్చ

పరిజ్ఞానాన్ని పరస్పర మార్పిడిపై చర్చ




ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కలసి పనిచేసేందుకు సుముఖంగా ఉన్నామని పశ్చిమ ఆఫ్రికా ఖండంలోని టోగో దేశ విద్య, పరిశోధన శాఖ మంత్రి డాక్టర్ వటేబా అన్నారు. అక్టోబర్ 6న ఆయన సతీమనితో కలసి ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ముందుగా ఆంధ్రా యూనివర్సిటీ చేపడుతున్న ప్రాజెక్టులపై చర్చించారు. ఇంక్యుబేషన్ సెంటర్, ఫార్మశీ కళాశాల తదితర విభాగాలను సందర్శించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విద్య, పరిశోధన సంబంధ భాగస్వామ్యం దిశగా చర్చించారు. అనంతరం ఏర్పాటు


తరువాయి 7 లో


## యుఎస్ఏను సందర్శించిన ఆచార్యులకు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందనలు



**ఏయూ న్యూస్, అక్టోబర్** : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యుల బృందం సెప్టెంబర్ 18 నుంచి అక్టోబర్ 1 వరకు యుఎస్ఎ పర్డ్యు యూనివర్టిటికి డిజిటల్ ఫైర్ స్టార్టప్ ఫెసిలిటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు వెళ్లి విజయవంతంగా ఇండియాకు తిరిగి వచ్చారు. యుఎస్ఎ వెళ్లిన బృందంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఆచార్య సీఎన్వి సత్యనారాయణరెడ్డి, ఆచార్య గిరిజాశంకర్, డాక్టర్ ఈశ్వర్ కుమార్, ఆచార్య జానకిరామ్, ఏయూ ఇంక్యు బేషన్ సెంటర్ సీఈఓ రవి ఇశ్వరపు ఉన్నారు. వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు


ఫొటోలు 7 లో


## ఆలోచనలను ఆచరణలో చూపుదాం

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఏయూలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



ఏయూ న్యూస్, అక్టోబర్ : ప్రపంచానికి సత్యం, అహింసలను అదించిన మహాత్మగాంధీ ఆలోచనలు, ఆశయాలను ఆచరణలో చూపుదామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు.అక్టోబర్ 2న మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ యువతను విలువైన మానవ వనరులుగా మార్పుచేస్తూ దేశ అభ్యున్నతికి బాటలు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆచార్యులు విద్యార్థిని కేంద్రంగా చేసుకుంటూ సమగ్ర వికాసానికి ఉపయుక్తంగా విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు,ఆచార్య కె.శ్రీనివాసరావు, ఆచార్యవై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య వి.విజయలక్ష్మి,ఆచార్య టి.శోభశ్రీ,ఆచార్య కె.విశ్వేస్వర రావు, గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య చల్లా రామకృష్ణ,ఆచార్య ఎన్.ఏ.డి పాల్,డాక్టర్ ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.













మేజర్ జనరల్ ప్రొఫెసర్ డాక్టర్ దశక సూర్య సుబ్బావధానులు

# ఆంధ్ర విశ్వ విద్యాలయం నాకు మార్గ దర్శి

## మేజర్ జనరల్ ప్రొఫెసర్ డాక్టర్ దశక సూర్య సుబ్బావధానులు

### సేనా మెడల్, విశిష్ఠ సేవా మెడల్ (రిటైర్డ్) రాష్ట్ర పతి అవార్డుల గ్రహీత

ప్రొఫెసర్ ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఆచార్య డాక్టర్ దశక సూర్య సుబ్బావధానులు, రిటైర్డ్ మేజర్ జనరల్, ఏయూ బిఇ సివిల్ ఇంజనీరింగ్, ఏయూ లుక్స్‌తో ఈ వారం డాక్టర్ దశక సూర్య సుబ్బావధానులు రిటైర్డ్ మేజర్ జనరల్ విద్యాభ్యాసం సెకండరీ విద్య (ఎస్ఎస్ఎల్‌సి) జెడ్ పి హైస్కూల్ ఉంగుటూరులో తాడేపల్లిగూడెం తాలూక, (ప్రీ యూనివర్సిటి కోర్సు (పియుసి) పి.ఆర్ గవవర్నమెంట్ కాలేజ్ కాకినాడలో చదివారు. 1974 లో ఆంధ్ర విశ్వవిద్యా లయంలో బిఇ సివిల్ ఇంజనీరింగ్ చేసి డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం, వివిధ యూనివర్శిటీల్లో పలు పీజీ కోర్సులు చేసి పేరుతెచ్చుకున్నారు. పిహెచ్.డి. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లబించింది. వీటితోపాటు ఐదు మాస్టర్స్ డిగ్రీలు రూర్కీ విశ్వ విద్యాలయం నుండి ఎం.ఇ,(స్ట్రక్చరల్ ఇంజనీరింగ్), పూణే విశ్వవిద్యాలయం నుండి ఎం.ఇ, (ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ అండ్ మేనేజ్‌మెంట్), ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్, మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఎం.ఫిల్. (రక్షణ మరియు వ్యూహాత్మక అధ్యయనం) మరియు ఎంమ్మెసీ (రక్షణ అధ్యయనం) పాటియాలాలోని పంజాబీ విశ్వవిద్యాలయం నుండి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో పి.జి డిప్లొమా, 1972 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి రష్యన్ భాష మరియు సాహిత్యంలో జూనియర్ డిప్లొమా మరియు ఇండోర్‌లోని దేవి అహిల్య విశ్వవిద్యాలయం నుండి సీనియర్ స్థాయి రక్షణ నిర్వహణ డిప్లొమాలు పొందారు.

**కుటుంబ నేపథ్యం :** డాక్టర్ దశక సూర్య సుబ్బావధానులు, స్వర్గీయ దశక సుబ్బయ్య గారి ఆఖరి కుమారుడు. ఆయన ఉపాద్యాయులుగా, సామాజిక వేత్తగా, ప్రజాప్రతి నిధిగా ప్రముఖ మైన వారు. ఉంగుటూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడా ఉన్న స్వర్గీయ మూర్తిరాజు గారికి రాజకీయ గురువుగా ఉండేవారు. నాన్న గారి కాలంలో, ఆయన జిల్లా రాష్ట్రంలో పేరున్న వ్యక్తి. రాష్ట్ర, జాతీయ సమస్యలపై ఆయన స్వతంత్ర ఆలోచన అసలు సిసలైన అభిప్రాయాలకు స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు గారు ఆయనకు స్వతంత్ర శర్మ అనే మారు పేరు పెట్టారు. అమ్మ గృహిణి. కుటుంబంలో ఏడుగురు సోదరులు, ఐదుగురు సోదరీమణులులలో సూర్య సుబ్బావధానులు చిన్నవారు. చిన్ననాటి నుంచి చదువుపై మక్కువ ఉండేది. సతీమణి శ్రీమతి రుక్మిణి గారు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురు లక్ష్మి న్యూయార్కులోని కార్నెల్ యూనివర్సిటిలో గ్రాడ్యుయేట్. న్యూయార్క్‌లో కెపిఎంజిలో పనిచేసారు. ఆమె భర్త చైతన్య ఫిలడెల్ఫియాలోని టెంపుల్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్, ఫైనాన్స్ ప్రొఫెసనల్ అతను బార్ల్కేస్ క్యాపిటల్, కెపిఎంజి, లారియేట్ ఎడ్యుకేషన్ లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ పాత్రలలో యుఎస్ఎ లో ఒక దశాబ్దానికి పైగా ఉన్నారు. వారు భారత్ కు వచ్చేసారు. పాన్ ఇండియా న్యూఏజ్ కాఫీ బ్రాండ్ అయిన స్లే కాఫీలో లక్ష్మి సహ వ్యవస్థాపకురాలు, చైతన్య డైరెక్టర్. చిన్నకూతురు శ్రీనిధి ఎంబిఎ చేసింది. యుకె ఆధారిత ఎడ్యుకేషన్ గ్రూప్ అయిన ఐఎస్‌పిలో హెచ్ఆర్ హెడ్. అల్లుడు మంజునాథ్, జేఎన్‌టీయూ అనంతపురంలో ఎంటెక్ (సీఎస్ఈ) చేశారు. యుఎస్ఎ ఆధారిత కన్సల్టింగ్ స్టార్టప్ అయిన ఎహెచ్ ఇన్ఫోటెక్‌లో డైరెక్టర్ టెక్నాలజీ, ఇద్దరూ అమెరికా నుంచి భారత్ వచ్చేసారు.


मेजर जनरल सूर्या सुब्बावधानुलु दशाका
(आई सी-34687 एफ) से मे, इंजीनियर्स कोर
(सेवानिवृत्त)

मैं, भारत का राष्ट्रपति,
प्रणब मुखर्जी, आपकी उत्कृष्ट सेवा को
मान्यता देते हुए आपको विशिष्ट सेवा
मेडल प्रदान करता हूँ।

प्रणब मुखर्जी
राष्ट्रपति

नई दिल्ली
दिनांक 15 जनवरी, 2013

**యూనివర్సిటిలో ఆచార్యులు :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చదువుతున్న సమయంలో ఆచార్యులందరూ క్రమశిక్షణ కల్గిన విద్య నేర్పారు. నాకు బలమైన పునాది ఆంధ్రవిశ్వవిద్యాలయంలోనే పడింది. నాన్ బోర్డర్‌గా వర్సిటిలో ఉండేవాడిని. మా బ్యాచ్ అందరూమంచి ప్రతిభా వంతులు, ఉన్నత మైన ఉపాధిని సాధించినవారే. ఆచార్యులు అందరికి అద్భుతమైన పరిజ్ఞానం ఇచ్చేవారు. వారు చాలా ప్రేమగా అంకిత భావంతో ఉండేవారు. బిఇ చదువుతున్న సమయంలో డాక్టర్ వి. బంగారేశ్వర శర్మ గారు, సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ నన్ను రష్యన్ భాషలో ఈవినింగ్ తరగతులలో చేరమని ప్రేరేపించారు. అది నాకు ప్రత్యేకంగా గుర్తుంది. నేను వెంటనే ఏయూ ఆర్ట్స్ కాలేజీలో రష్యన్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్‌లో జూనియర్ డిప్లొమాలో చేరాను. నేను బి.ఇ తర్వాత పిహెచ్‌డి చేయాలని అనుకున్నాను. రష్యన్ లాంగ్వేజ్ కోర్సు చేయడం ద్వారా పిహెచ్‌డి కోర్సు వ్యవధి తగ్గించవచ్చని ఆచార్యులు నాకు సలహా ఇచ్చారు. అది నాకు చాలా ఆనందించదగిన విషయంగా చెప్పారు.



ప్రొఫెసర్ డాక్టర్ దశక సూర్య సుబ్బావధానులు ఉద్యోగ పర్వంలో భారత్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థ (కోలార్ గోల్డ్ ఫీల్డ్, కర్ణాటక), మేనేజ్‌మెంట్ ట్రైనీగా (సివిల్ ఇంజనీరింగ్), తరువాత పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ సమీపంలో గామన్ ఇండియా లిమిటెడ్‌లో జూనియర్ ఇంజనీర్‌గా వంతెన నిర్మాణ ప్రాజెక్టులో చేరారు. 1976 లో ఇండియన్ మిలిటరీ అకాడమీ (ఐఎంఏ) లో చేరారు, అనంతరం ఇండియన్ ఆర్మీ యొక్క కోర్ ఆఫ్ ఇంజనీర్స్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. సైన్యంలో దళాలు, కార్యాచరణ లాజిస్టిక్స్, బోధనా, సాంకేతిక రంగాలలో అనేక రకాల పనులు విజయవంతంగా నిర్వహించారు. లెఫ్టినెంట్, కెప్టెన్‌గానూ, స్పెషలిస్ట్ ఇంజనీర్ రెజిమెంట్ల లోను పనిచేశారు. మెజర్‌గా నార్త్ ఈస్ట్‌లోనూ, హిమాచల్ ప్రదేశ్‌లోని ఇంజనీర్ రెజిమెంట్ల లోను పనిచేశారు. కల్నల్‌గా, ఆయన స్పెషలిస్ట్ ఇంజనీర్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించారు. ఆపరేషనల్ లాజిస్టిక్స్‌లో జమ్మూ అండ్ కాశ్మీర్‌లో మేజర్‌గాను, కల్నల్‌గానూ, కలకత్తాలోని ఈస్టర్న్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో మేజర్ జనరల్ (ఆపరేషనల్ లాజిస్టిక్స్)గా పనిచేశారు. కెప్టెన్‌గా, మేజర్‌గా పూణేలోని కాలేజ్ ఆఫ్ మిలిటరీ ఇంజనీరింగ్‌లో ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు. అతను ఆర్మీ ట్రైనింగ్ కమాండ్ యొక్క ప్రధాన కార్యాలయం సిమ్లాలో (ఇండియన్ ఆర్మీ యొక్క థింక్ ట్యాంక్), డాక్ట్రిన్స్ బ్రాంచ్‌లో కల్నల్‌గా పనిచేశారు. బ్రిగేడియర్‌గా, అతను సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌లో ఫ్యాకల్టీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ హెడ్‌గా ఉన్నారు. ఫ్యాకల్టీ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్, రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ హెడ్‌గానూ ఉన్నారు. సిక్కింలోని సిక్కిం మణిపాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో డైరెక్టర్‌గానూ, బడ్డి యూనివర్సిటీ (హిమాచలప్రదేశ్)లో వైస్ ఛాన్సలర్‌గానూ, ఇండస్ యూనివర్సిటీ(గుజరాత్)లో వైస్ ఛాన్సలర్‌గాను, హైదరాబాద్‌లో రెండు విద్యాసంస్థలలో సీఈఓగా కూడా పనిచేశారు. టెక్నికల్ రంగంలో మేజర్‌గా, ఇండో-చైనా-బర్మా సరిహద్దులో నిర్మాణాలు, కార్యాచరణ ట్రాక్‌లు, బంకర్ల నిర్మాణంపై పనిచేశారు. అనంతరం లెఫ్టినెంట్ కల్నల్‌గా, న్యూ ఢీల్లీలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ డైరెక్టరేట్ జనరల్ లో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేశారు. కల్నల్‌గా, హైదరాబాద్‌లోని డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లేబొరేటరీలలో (గ్రూప్ హెడ్ వర్క్స్ (అదనపు చీఫ్ ఇంజనీర్)గా పనిచేసి మంచి ప్రతిభా వంతమైన అధికారిగా పేరుతెచ్చుకున్నారు. శ్రీ నగర్ జమ్ము అండ్ కాశ్మీర్ లోని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌లోని ప్రాజెక్టు బీకన్ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేశారు. అదనపు డైరెక్టర్ జనరల్ పోస్టులో కలకత్తాలోని ఈస్టర్న్ ఆర్మీ కమాండ్ హెడ్ క్వార్టర్స్ నుంచి మేజర్ జనరల్ ఆపరేషనల్ లాజిస్టిక్స్‌గా పదవి విరమణ చేశారు. భారత సైన్యంలో 35 సంవత్సరాలు పనిచేసి ఉన్నత అధికార్ల మన్ననను పొంది ఫిబ్రవరి 2011 లో ఆర్మీ నుండి పదవీ విరమరణచేసారు.

**అవార్డులు, పదవులు :** మేజర్ జనరల్ డాక్టర్ ఎస్.ఎస్. దశక గారు, రాష్ట్రపతి నుంచి సేనా మెడల్, విశిష్ట సేవా మెడల్ అందుకున్నారు. 1975లో ఆంధ్రా యూనివర్సిటీ కాన్వొకేషన్‌లో గవర్నర్ నుంచి యుజికె రావు స్మారక బహుమతిని అందుకున్నారు. ఈస్ట్రన్ ఆర్మీ కమాండ్ మరియు వెస్ట్రన్ ఆర్మీ కమాండర్ల నుండి ప్రశంశా పత్రాలు కూడా అందుకున్నారు. భారతదేశంలోని అగ్రశ్రేణి ఇంజనీరింగ్ కళాశాలల ప్రముఖ డైరెక్టర్లలో ఒకరైనందుకు సిక్కిం మణిపాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్‌గా, 2012, 2013 సంవత్సరాలకు వరుసగా కాంపిటీషన్ సక్సెస్ రివ్యూ మరియు గ్లోబల్ హెచ్ఆర్‌డిసి అవార్డులను కూడా అందుకున్నారు. పూనాలోని మిలిటరీ ఇంజనీరింగ్ సంస్థ నుంచి కుమార్ ట్రోఫీ కూడా అందుకున్నారు.

**విద్యార్థులకు నా సందేశం:** ఏయూలో చదువుతున్న విద్యార్థులకు సూచనలు ఏమిటంటే... కష్టపడి చదివి, ప్రతిభ సాధించాలి. అప్పుడు మీ చుట్టూ చాలా ఉద్యోగాలు ఉంటాయి. మీకు ఇటువంటి అవకాశం ఒక్క సారి మాత్రమే వస్తుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలి. విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వాని పెంచుకోవాలి. ప్రస్తుతం ఎక్కువ ప్రోత్సాహాలు ఉన్న కొత్త కొత్త పరిశ్రమలుప్రారంభించండి. ఉద్యోగార్థులు గా కాకుండా ఉద్యోగం ఇచ్చేవారిగా ఉండడానికి ప్రయత్నంచాలి. నిరంతరం మీ ధ్యేయాన్ని గుర్తుంచుకొని మీ ముందు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. అలాగే వీలున్నప్పుడు మీరు ఉండే గ్రామం, చదివిన పాఠశాలలు, కళాశాలలు, గుర్తుంచుకుని వాటిని సందర్శించి, వాటి అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించి ఋణం తీర్చుకోవాలి.

ఏయూ వీసీ ప్రసాదరెడ్డికి అభినందనలు తెలిపిన

# ఏడీటీ ఎల్ఎల్సి, న్యూజెర్సీలో సీనియర్ మేనేజర్ శ్రీనివాస్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం ఎంసీఏ చేసిన పూర్వ విద్యార్థి పి.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. 1996–99 ఎంసీఏ పూర్వ విద్యార్థి ఏయూలో చదివి, యు.ఎస్.ఎలో ఏడీటీ ఎల్ఎల్సి , న్యూజెర్సీలో సీనియర్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి శ్రీనివాస్‌ను అభినందించారు. అలాగే మిగతా విద్యార్థులు శ్రీనివాస్‌ను అదర్శంగా తీసుకొని ప్రతిభ సాధించాలన్నారు. విద్యార్థులు వర్సిటీలో చదువు ఒక బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు.



# ఏయూను సందర్శించిన పూర్వ విద్యార్థులు

ఏయూ అభివృద్ధిపై

వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ప్రశంసలు

**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థులు ముంబై హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో రిటైల్ చీఫ్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ వాండ్రేవు మర్యాదపూర్వకుంగా అక్టోబర్ 4న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిన కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. వర్సిటీలో స్టార్టప్ నాడు – నేడులో వసతి గృహాల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన చైర్ ప్రొఫెసర్ల ఏర్పాటుపై వైస్ ఛాన్సలర్‌ను అభినందించారు. అలాగే రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌ను కలిసి ఇటీవల యుఎస్ఏ వెళ్లిన సందర్భంగా పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు.





# ఏయూ రిజిస్ట్రార్‌కు అభినందనలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ యుఎస్ఎలోని పర్డ్యు యూనివర్సిటీలో డిజిటల్ ఫెయిర్ స్టార్టప్ ఫెసిలిటేషన్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని వర్సిటీకి వచ్చి సందర్భంగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ కె. అర్జున్, డాక్టర్ వి. హరిబాబు అభినందిచారు.

## ఈ వారం డాక్టరేట్లు

### ఇంగ్లీషు విభాగంలో శాంతికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి గుంటుబోయిన శాంతికి డాక్టరేట్ లభిం చింది. ఇంగ్లీషు విభా గం ఆచార్యుడు ప్రొఫెసర్ టి.నారాయణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈమెకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్ లో శాంతికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

### ఎలక్ట్రికల్ విభాగంలో పవన్‌కుమార్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం కాలేజి ఆఫ్ ఎలక్ట్రికల్ విభాగంలో పరిశోధన చేసిన జి. పవన్ కుమార్‌కు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, పవన్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా విభా గం అచార్యులు పరిశోధకులు పవన్‌కుమార్‌ను ప్రశంశించారు.

### రసాయన శాస్త్ర విభాగంలో భార్గవికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధక విద్యార్థి కొండపల్లి భార్గవికి డాక్టరేట్ లభించింది. ఈమె రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి. శ్యామల పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో భార్గవికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

### తెలుగు విభాగంలో సత్యశ్రీకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగు విభాగం పరిశోధక విద్యార్థి జి.సత్యశ్రీకి డాక్టరేట్ లభించింది. తెలుగు విభాగాది పతి ఆచార్య జర్రా అప్పారావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేస సత్యశ్రీని అభినందించారు.






## ఆంధ్రా యూనివర్సిటీ కలసి పనిచేస్తాం

▶▶ మొదటి పేజీ తరువాయి

చేసిన విలేకరుల సమావేశంలో టోగో దేశ విద్య శాఖ మంత్రి డాక్టర్ వటేబా మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయంతో త్వరలో అవగాహన ఒప్పందం చేసుకుంటామన్నారు. సైన్స్, ఇంజనీరింగ్, స్పేస్ రీసెర్చ్, అగ్రికల్చర్, ఎన్విరాన్‌మెంట్ తదితర రంగాలలో విద్యార్థులు, ఫ్యాకల్టీ, తదితర పరిజ్ఞానాన్ని పరస్పర మార్పిడి విధానంలో ఒకరికొకరు సహకరించుకుంటామని వెల్లడించారు. అదే విధంగా టోగో దేశం నుంచి భారత్‌కు వచ్చే విద్యార్థుల సంఖ్యను, ప్రధానంగా ఏయూకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంపుదల చేస్తామన్నారు. భారత్ మంచి సహృదయత కలిగిన దేశమని, తమ దేశంతో మంచి సత్సంబంధాలు ఉన్నాయన్నారు.ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ టాగో దేశంలోని ఇండియన్ ఎంబాసిడర్ సంజీవ్ టాండన్ ఆహ్వానం మేరకు డాక్టర్ వటేబా ఆంధ్రా యూనివర్సిటీని సందర్శించారన్నారు. మెషీన్ లెర్నింగ్, ఐఓటి, టెక్ సంబంధిత రంగాలలో కలసి పనిచేస్తామన్నారు. ఎంటర్‌పెన్యూర్ రంగంలో వారికి అవసరమై న సహకారాన్ని ఏయూ అందిస్తుందన్నారు. ఉద్ధానంలో కిడ్నీ సమస్య, అరకులోయలో పౌస్టికాహార లోపంతో సంభవించే కొన్ని వ్యాధులను గుర్తించి, వాటిపై రీసర్చ్ చేస్తున్నామని తెలిపారు. ఈ అంశాలు టాగో వంటి వెనుకబడిన దేశాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అంతర్జాతీయంగా విద్య, వైద్య, పర్యావరణ, ఇంధన సంబంధ అంశాలపై కలసి పనిచేస్తామన్నారు. వైద్యరంగంలో నిపుణులైన డాక్టర్ వటేబాను ఏయూ హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో గౌరవ ఆచార్యునిగా నియమించామన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులను పరస్సరం మార్పిడి చేసుకోవడంపై చర్చించామన్నారు. టాగో దేశంలోని లోమ్, కారా యూనివర్సిటీలు ఈ ఏడాది మార్చిలో టాగో కేపిటల్ లోమ్‌లో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఫెర్‌కు ఆంధ్రా యూనివర్సిటీ ప్రతినిధులు హాజరయ్యారన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో 54 దేశాల నుండి 840 మంది విదేశీ విద్యార్థులు ఉన్నారని, వారిలో 560 మంది ఆఫ్రికా దేశాలకు సంబంధించిన వారే అని పేర్కొన్నారు. ప్రస్తుతం నలుగురు విద్యార్థులు టాగో దేశానికి చెందిన వారు కూడా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, టోగో దేశ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున డాక్టర్ వటేబాను ఆయన సతీమణిని సత్కరించారు.




## యుఎస్ఏ ను సందర్శించిన ఆచార్యులకు
# వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందనలు













# బిటెక్ సిఎస్ఇ పూర్వ విద్యార్థుల ప్రతిభ











**అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం బిటెక్ సిఎస్ఇ 2004 – 2008 బ్యాచ్ విద్యార్థులు ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారు చేస్తున్న ఉపాధి గురించి వీసీ అడిగి తెలుసుకున్నారు. డేటా బేస్ ఆర్కిటెక్ట్ హెచ్‌పిఎస్ హెల్త్‌కేర్ ఆడిలైట్ ఆస్ట్రేలియా సుధీర్ దోడ్డా పనిచేస్తున్నారు. సిస్టమ్స్ సీనియర్ మేనేజర్‌గా పని చేసున్న విజయ్ కుంటుమ్, సుభాసి ఎస్‌కె క్యాప్ జెమినిలో లీడ్‌లో పనిచేస్తున్నామన్నారు. ఈసందర్భంగా వర్సిటిలో విద్యాబ్యాసం చేసి ఉన్నతమైన ఉపాధి పోందడం పట్ల పూర్వ విద్యార్థులను వీసీ అభినందించారు.

## వారం వారం అనుబంధ కళాశాలల ప్రగతి

ఈ వారం

### మిసెస్ ఎ.వి.ఎన్.కాలేజి


Smt. A. INDRANI JAGGA ROW
27-09-1934 01-12-2019










మిసెస్ ఏవీఎన్ కాలేజి ఫౌండర్ సైంటిస్ట్ ఏవీ నరసింగరావు స్థాపించిన ఈ కళాశాల దినదినాభివృద్ధి సాధిస్తూ, వేలాది మంది విద్యార్థులు చదువుకొనేందుకు నిలయంగా మారింది. ఈ కళాశాల సీసీఇ గవర్నమెంట్ ఆఫ్ ఏపీ స్టేట్ ర్యాంకు 19లో నిల్చింది. నాక్ ఏ గ్రేడ్ సాధించి, ఆంధ్ర విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఈ కళాశాల ఎంతో ప్రతిభావంతంగా పేరు తెచ్చుకుంది.

విద్యార్థుల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన పాఠశాల నేడు ఏవీఎన్ కళాశాలగా అభివృద్ధి సాధించి, ఉన్నత విద్య అందిస్తుంది. వివరాల్లోకి వెళితే 1860లో ది ఆంగ్లో వెర్నాక్యులా స్కూల్‌గా ప్రారంభించారు. సర్ అలగ్జాండర్ గ్రాంట్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్, ఇ.ఫానే, విశాఖపట్నం కలెక్టర్ మహరాజా జి.ఎన్.గణపతిరావు, చెండిగ వెంకటస్వామి తదితర ప్రముఖులు ఈ పాఠశాలను స్థాపించారు. విశాఖపట్నానికి ఏవీఎన్ కళాశాల ఆంధ్ర ప్రదేశ్‌లోని పురాతన కళాశాలలో ఒకటి. ఈ పాఠశాలకు జి.ఎన్.గజపతిరావు రీడింగ్ రూమ్‌కు దక్షిణంగా ఉన్న కాశింకోట, హవేలీ అని పిలువబడే భారీ భవనం ఉండేది. దీనిని జిల్లాలోని ప్రముఖ జమిందార్లు, ప్రధానంగా బొబ్బిలి మహరాజు 36 సంవత్సరాల పాటు భవనాన్ని ఆదరించారు. 1886లో ఇ. వింక్లర్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ఉన్నత పాఠశాలగా తీర్చి దిద్దారు. 1878 సంవత్సరంలో ఏవీఎన్ చరిత్రలో కొత్త ఎపిసోడ్‌కి నాంది పలికింది. ఆనాటికి కేవలం 30 మంది విద్యార్థులతో పాఠశాల నిర్వహించేవారు. ఆనాటికే అద్భుతమైన మద్దతు ఉండేది. తత్ఫలితంగా హైస్కూల్ స్థితి నుండి రెండవ తరగతి కళాశాలగా స్థాయి పెంచబడింది. మద్రాసు యూనివర్సిటీ అనుబంధంగా హిందూ కళాశాలగా పేరు మార్చబడింది. హైస్కూల్ భవనం 1938 సంవత్సరంలో సంస్థ వజ్రోత్సవ వేడుకలు కూడా జరిపించారు. ఆనాటికి ఈ కళాశాలలో 227 మంది విద్యార్థులు విద్యా భ్యాసం చేయడం జరుగుతుంది. అనంతరం 732 మంది పూర్వ విద్యార్థులు ఒక అసోసియేషన్‌గా ఏర్పాటయ్యారు. 1944 జులై 19 బీఏ(బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్) చదివినప్పుడు కళాశాల మొదటి స్థాయికి పెంచారు.





162 ఏళ్ల చరిత్ర కలిగిన ఏవీఎన్ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు సర్ సివి రామన్ నోబుల్ బహుమతి గ్రహీత. ప్రపంచంలోనే ప్రముఖ వ్యక్తిగా శాస్త్రవేత్తగా గుర్తింపు సాధించారు. భారత దేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టారు. 1930 డిసెంబర్‌లో రామన్‌కు నోబుల్ బహుమతి అందజేసింది. భారత ప్రభుత్వం 1954లో భారత రత్న పురస్కారంతో సత్కరించింది. ఆయన పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన జాతీయ సైన్స్ దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడ చదువుకున్న ప్రముఖుల్లో సొంటి రామ్మూర్తి ఐసీఎస్, బీఎస్ శర్మ, 20వ వైశ్రాయి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, వేప రమేశం మద్రాసు హైకోర్టు న్యాయ మూర్తి, పద్మభూషన్, ద్వారం వెంకటస్వామి నాయుడు, తెన్నేటి విశ్వనాథం, యు.జి.సి. మాజీ వైస్ ఛైర్మన్, ప్రొఫెసర్ బి. రామచంద్రరావు, ప్రముఖ చలన చిత్ర నటుడు ఎస్.వి. రంగారావు, దేవదాస్ కనకాల, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, ఏయూ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. గోపాల కృష్ణారెడ్డి, పద్మవిభూ షన్ ప్రొఫెసర్ సి ఆర్ రావు, ప్రముఖ రాజకీయ నాయకుడు స్వర్గీయ సబ్బం హరి వంటి వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు కూడా ఈ కళాశాలలో చదువుకున్నవారే.







### 30ఏళ్ల నాటి స్నేహితుల సంబరం

ఏవీఎన్ కళాశాలలో 1990 – 1995 మధ్య చదివిన విద్యార్థులు ఒక గ్రూపుగా ఏర్పాటై వారంతా ఏడాదికొకమారు. ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తారు. వాట్సప్‌లో 60 మంది విద్యార్థులు ఒక గ్రూపుగా ఏర్పాటయ్యారు. గ్రూపు ఎడ్మిన్‌గా న్యాయవాది లలితా కుమారి వ్యవహరిస్తున్నారు. డిగ్రీ చదివిన ఈ విద్యార్థులు సమావేశంలో విద్య అభ్యసించిన పాఠశాల అభివృద్ధికి కృషి చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వీరంతా పిల్లల ఆరోగ్యం, ఉపాధి, తదితర వివరాలు సమావేశంలో చర్చించు కుంటారు. ఇక్కడ చదివిన ఈ విద్యార్థులు వివిధ రాష్ట్రాలలో వివిధ రంగాలలో ఉపాధితో స్థిరపడ్డారు. ఆ నాటి ఉపాధ్యాయులు వారి అభ్యున్నతికి కృషి చేయబట్టే తాము ఈ స్థాయికి వచ్చామని ఏవీఎన్ కళాశాలలో రుణపడి ఉంటామని న్యాయవాది లలితా కుమారి తెలిపారు. ఏవీఎన్ ఫ్రెండ్స్ గ్రూప్ అడ్మిన్ కూడా

### కళా శాల అభివృద్ధికి నిరంతర కృషి



ఏవీఎన్ కళాశాల అభివృద్ధికి భానోజిరావు సేవలు అమోఘం. ప్రతి రోజు కళాశాలకు వచ్చి, తరగతుల నిర్వహణ, విద్యార్థుల ప్రాక్టికల్స్, క్రమశిక్షణ కలిగిన విద్య, అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ కళాశాలలో 54 మంది ఉపాధ్యాయులు, 40 మంది నాన్ టీచింగ్ ఉద్యోగులకు, ప్రతి నెలా జీతం అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఉద్యోగులను ఒక కుటుంబంలో చూసుకొనే తత్వం అదిప్ భానోజిరావ్ సొంతం. ఈ కళాశాల అన్ని రంగాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ 162 సంవత్సరాలు పురాతన విద్యా సంస్థగా విశాఖ పట్నంలో ఉంది. విశాఖపట్నం పూర్ణామార్కెట్ టౌన్ వద్ద ఉన్న ఈ కళాశాలలో విద్యార్థులు చదువుకొనేందుకు ఎంతో ఆసక్తి చూపుతారు.

–ఏవీ అదిప్ భానోజిరావు
వైస్ ఛైర్మన్ అండ్ కరెస్పాండెంట్









మరిన్ని చిత్రాలు 7 పేజీలో

కళాశాలలో ప్రస్తుతం 2349 మంది విద్యార్థులు ఉన్నారు. అకాడమిక్ పరంగా అభివృద్ధి చేయడానికి ఛైర్మన్ అండ్ కరస్పాండెంట్ ఏవీ అదిప్ భానోజీరావు కృషి అమోఘమని ప్రిన్సిపాల్ సింహాద్రి నాయుడు పేర్కొన్నారు. 52 తరగతి గదులతో కంప్యూటర్ ల్యాబ్‌లు-3, ఫిజిక్స్ కెమెస్ట్రీ ల్యాబ్‌లు-3, జువాలజీ-3, బోటనీ-3, ఎలక్ట్రానిక్-1 ల్యాబ్‌లు కూడా కలిగి ఉన్నాయని, ఈ ల్యాబ్‌లలో విద్యార్థులకు వివిధ ప్రయోగశాలల్లో నిర్వహిస్తారని తెలిపారు. అలాగే స్మార్ట్ తరగతి గదులు -3, వర్చ్యువల్ తరగతి గదులు కలిగి ఉన్నాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్‌నేషనల్ స్థాయిలో ఇండోర్ స్టేడియం, మల్టీ పర్పస్ జిమ్నాజియం, ఔట్ డోర్ హ్యాండ్‌బాల, వాలీబాల్, ఖోఖో, కోర్టులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## అందుబాటులో ఉన్న కోర్సులు

బీఎస్సీ, బీఏ, బీకాం గ్రాడ్యుయేట్ కోర్సులు ఉన్నాయని, బీఎస్సీ లో ఎంపీసీ, ఎం.పీఎస్, ఎంపీఈ, ఎంపీసీఎస్, ఎంఎస్‌సీఎస్, ఎంఈసీఎస్, సీబీజెడ్ సైన్స్ కోర్సులు, బీకాంతో పాటు బీఏ హిస్టరీ, ఎకనమిక్స్, పోలటిక్స్(హెచ్ఈపి) హిస్టరీ, పోలటిక్స్, ఎకనమిక్స్(హెచ్.పి.ఇ) హెచ్‌పిటి కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు సర్టిఫికెట్ కోర్సులు ఏయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్, అందుబాటులో ఉన్నాయి. ఇంటర్‌మీడియట్ స్థాయిలో తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం కోర్సులు, ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

## ఇక్కడే చదివాను... ఇక్కడే ప్రిన్సిపాల్



ఈ కళాశాలలో చదివి ఇక్కడే ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. కళాశాలలో నేను చదివింది. మూడేళ్లే ఐనా పదేళ్లు లెక్చరర్‌గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా కళశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా సేవలందించాను. చదివిన కళశాలలో ప్రిన్సిపాల్‌గా ఉండడం ఎంతో గర్వంగా ఉంది.

-ఎం సింహాద్రి నాయుడు,
ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ , ఏవీఎన్ కళశాల




















మరిన్ని చిత్రాలు 7 పేజీలో

## గైడ్ షిప్ అందించి ప్రోత్సహించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



ఏయూవీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తమ కళాశాలకు ఎనిమిది మంది అధ్యాపకులకు గైడ్ షిప్ ఇచ్చారు. ఏ యూనివర్శిటిలోను కూడా అనుబంధ కళాశాలలను గుర్తించ లేదు, వీసీ ప్రసాదరెడ్డి గుర్తించడం వలన తమ కళాశాలకు అధ్యాపకులు గైడ్ షిప్ ఇచ్చారని ప్రిన్సిపాల్ తెలిపారు. డాక్టర్ ఎ. ప్రభాకర్ కామర్స్, డాక్టర్ ఎల్, రాధాకృష్ణ కామర్స్, డాక్టర్ ఎ. సీతారత్నం తెలుగు, డాక్టర్ సిహెచ్ మధుసూధనరావు హిస్టరీ, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు మేథమెటిక్స్, డాక్టర్ ఎన్. రామకృష్ణ మేథమెటిక్స్, డాక్టర్ ఓ రామారావుసాంస్కృతం, డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు ఫిజిక్స్ లో గైడ్ షిప్ పోందారు. వీరందరూ ముగ్గురు చోప్పున విద్యార్థులు కల్గి ఉన్నారు. విద్యార్థులకు ధిస యాప్ వలన ఉపయోగం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన దిశ యాప్ విద్యార్దులు ఇన్‌స్టాల్ చేసుకున్నారని, ఈ యాప్ వలనవిద్యార్థిణిల్లో ధైర్యం వచ్చిందిని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎవిఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ 400 మంది విద్యార్థులు ఎన్‌సిసి 200 మంది విద్యార్థులు నావీ, ఆర్మి విద్యార్థులు ఉన్నారు. ఈ యూనిట్లు ద్వారా విద్యార్థులు పలు సామాజి కార్యక్రమాల్లో తరచూ పాల్గోంటారన్నారు. బీచ్ క్లీనింగ్, కోస్టల్ కోస గార్డ్సు, హెచ్‌పిసిఎల్ తో ఎంఓయు ఉందని తెలి పారు. హెచ్‌పిసిఎల్ రిక్రూట్ మెంట్ ను పలు బ్యాచ్‌లకు ఇక్కడే నిర్వ హించినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు 20 మంది పేద విద్యార్థులకు కళాశాల అడ్మిసన్స్ ఫీజు చెల్లించడం జరుగ తుందని, కళాశాలలో త్రాగునీటి సదుపాయం కూడా కల్పించారన్నారు. లైబ్రరిలో లక్ష పుస్తకాలు ఉన్నాయని విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కోన్నారు. అలాగే విద్యార్థిణిలకు మార్షల్ ఆర్ట్సు లో శిక్షణ కల్పించడం జరుగుతుందనిపేర్కోన్నారు.



### విద్యార్థులకు 50 బెడ్లతో వసతి సదుపాయం

విద్యార్థులకు హాస్టల్ సదుపాయం ఏర్పాటు చేసామన్నారు. 50 బెడ్లు ప్రస్తుతానికి ఏర్పాటు చేయగా త్వరలో వంద బెడ్లు వసతి సదుపాయం కల్పిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషులో శిక్షణ ఇచ్చి స్కిల్ ట్రైనింగ్ అందించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. నాల్గు నెలలు కాలం వ్యవధిని ఉచితంగా విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈశిక్షణకు 7900 ఫీజు కట్టాల్సి ఉండగా కళాశాల చెల్లిస్తుందన్నారు.

### క్రీడల్లో ఏవీఎన్ విద్యార్థుల ప్రతిభ

ఎవిఎన్ కళాశాలలో ప్రతిభ గల క్రీడాకారుడుకు స్పోర్ట్సులో అడ్మిషన్స్ కల్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్ కాలిజిట్ లో హ్యాండ్ బాల్‌లో ఏయూ ఇంటర్ కాలేజియేట్‌లో విజేతగా తమ కళాశాల నిల్చిందని, నెట్ బాల్‌లో మెన్ అండ్ ఉమెన్ విభాగంలో ఇంటర్ కాలేజియేట్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. బాక్సింగ్ గోల్డ్ మెడల్స్, వెయిట్ లిఫ్టింగ్, కరాటే, అథ్లెటిక్స్, బ్యాడ్మింటెన్, టార్గెట్ బాల్, వాలీ బాల్, బాస్కెట్ బాల్స్ ఫుట్ బాల్ పోటీల్లో ఇంటర్ కాలిజిట్, జూనియర్, సీనియర్ స్టేట్ చాంపియన్ షిప్ పోటీల్లో కూడా తమ కళాశాల విద్యార్థులు మెడల్స్ సాదించినట్లు ప్రిన్సిపాల్ సింహాంద్రినాయుడు పేర్కోన్నారు. తమ కళాశాల వ్యాయామ విద్యా విభాగం పిడి గోపికృష్ణ కృషి చాలా ఉందని ఈసందర్భంగా తెలిపారు.



























# శాంతి, అహింసకు ప్రతిరూపం మహాత్మ గాంధి




▸▸ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ▸▸ ఏయూ గాంధియన్ స్టడీ సెంటర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు ▸▸ సర్వ మత ప్రార్థనలు నిర్వహించిన ఆయా మత పెద్దలు

ఏయూ న్యూస్, అక్టోబర్ : ఆంధ్రా యూనివర్సిటీలోని గాంధీయన్ స్టడీస్ సెంటర్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత పరమైన ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. హిందూ, క్రైస్తవ, ముస్లిం మతాలకు చెందిన ఆధ్యాత్మిక వేత్తలు, మత పెద్దలు ప్రార్థనలు చేసి ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ప్రపంచంలో శాంతి, అహింస అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలు అహింస, సౌభ్రాతృత్వమే నేటి దేశాల మధ్య వివాదాలకు పరిష్కారమన్నారు. గాంధీ తత్వాన్ని అనేక దేశాలు అవలంబించాయని, పాశ్చాత్య ఆలోచనాపరులు గాంధీని శాంతి, అహింసకు ప్రతిరూపంగా అధ్యయనం చేశారన్నారు. ఆంధ్ర



విశ్వవిద్యాలయం గాంధేయ అధ్యయన కేంద్రంలో ఆర్చ్ బిషప్ డాక్టర్ విజయకుమార్, హరే కృష్ణ మిషన్ అధ్యక్షుడు నిష్కించిన భక్త దాసు, అహమ్మదీయ ముస్లిం కమ్యూనిటీ నాయకుడు హుసామ్ అహమ్మద్‌తో కలిసి వైస్ ఛాన్సలర్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధేయ కమ్యూనికేషన్‌పై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్‌కు ప్రొఫెసర్ ప్రసాద్‌రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సెంటర్ ఓరియంటేషన్ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. గాంధేయ అధ్యయన కేంద్రం కార్యకలాపాల గురించి డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ వివరించారు.








# ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగం పరిశీలన




ఏయూ న్యూస్, అక్టోబర్ హైదరాబాద్‌కు చెందిన భారతీ య అటవీ జీవ వైవిధ్య డైరెక్టర్ ఇండియన్ ఫారెస్ట్ బయో డైవర్సిటీ డైరెక్టర్ డాక్టర్ రత్నాకర్ జవహరి సోమవారం ఆంధ్రా యూనివర్సిటిని జియో ఇంజి నీరింగ్ విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విభాగాది, పతి ఆచా ర్య వజీర్ మహమ్మద్ పలు విషయాలపై చర్చించారు. ఏయూ లో జియో స్పేషియల్ ల్యాబ్, బోధనా సౌకర్యా లను ఆధునీకరించడంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తీసుకు న్న చోరవను ఆయన ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు రీసెర్చ్ సెంటర్ ఫర్ కోస్టల్ ఎకోసిస్టమ్స్ ఇన్ చార్జి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422